Namasthe Telangana 01-25/07/16.

# కృషితోనే విజయాలు

**మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**

కొండాపూర్, జూలై 24: కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సొంతమవుతాయని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలోని చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మూడు రోజులుగా కొనసాగుతున్న 'ది మోడల్ యునైటెడ్ నేషన్స్-2016' కార్యక్రమం ముగింపు వేడుకలు ఆదివారం జరిగాయి. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని పెట్టుకొని జీవితంలో ముందుకుసాగాలన్నారు. నగరంలో మెట్రో పనులు మొదలు పెట్టినప్పుడు అందరు హేళన చేశారని, నేడు మెట్రోకు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించినట్లు ఆయన పేర్కొన్నారు. సదస్సుకు 400 మంది డెలిగేట్స్ హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ బైస్కిలింగ్ ఎండీ డీవీ. మనోహర్, చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ రత్నరెడ్డి, ప్రిన్సిపాల్ ఓంకార్ జోషి, విద్యార్థులు పాల్గొన్నారు.




ముగింపు సదస్సులో మాట్లాడుతున్న మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి